మొక్కలకు నీరు పోశారు..

నమస్తే ఎఫెక్ట్

పాలవాగు పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు నీరు పోస్తున్న అధికారులు, పంచాయతీ సిబ్బంది

ఇచ్చోడ, మార్చి 16 : కుంటగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని పాలవాగులో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలపై నమస్తే తెలంగాణలో ఈ నెల 15వ తేదీన ఎండిపోతున్న ప్రకృతి వనాలు అనే కథనం ప్రచురితమైంది. శనివారం అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి మొక్కలకు వాటర్ ట్యాంకర్‌తో నీరు పోశారు. ఎండిపోయిన స్థానంలో కొత్త మొక్కలు నాటుతామని ప్రత్యేకాధికారి ఉపేందర్, ఎంపీవో సంతోష్‌కుమార్ తెలిపారు.

విద్యార్థులు భయాందోళనకు గురికావొద్దు

ఆదిలాబాద్ రూరల్, మార్చి 16 : పదో తరగతి విద్యార్థులు భయాందోళనకు గురికావొద్దని డాక్టర్ సర్వరాజ్ అన్నారు. శనివారం మామిడిగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒత్తిడి లేకుండా ఆలోచించి పరీక్షలు రాయాలన్నారు. కార్యక్రమంలో అంకోలి ఆరోగ్య పర్యవేక్షకుడు బొమ్మెత సుభాష్, హెల్త్ అసిస్టెంట్ పవార్ ప్రేమ్ సింగ్, స్కూల్ ఇన్‌చార్జి హెడ్ మాస్టర్ సుగుణ, ఏఎన్ఎం కామేశ్వరి, ఆశ కార్యకర్త రుక్మిణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

ఇచ్చోడ, మార్చి 16 : రైతులు, పశు పోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి గోవింద్ నాయక్ అన్నారు. శనివారం ముక్రా(బీ) గ్రామ పంచాయతీ పరిధిలోని పాడి పశువులు, ఎడ్ల టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది శేఖర్, దేవ్‌రావ్, రైతులు పాల్గొన్నారు.

జైనథ్(బేల), మార్చి 16: బేల మండలం జూనోని, సదల్పూర్, సోంఖాస్ గ్రామాల్లో పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశు వైద్యాధికారి సిద్ధార్థ్ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వీఏ హరీశ్, పొచ్చన్న, అశోక్, రితేశ్ పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

ఇచ్చోడ, మార్చి 16 : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. రోడ్లపై చెత్త వేయకుండా కుండీల్లోనే వేయాలన్నారు. చేతులను సబ్బుతో కడుక్కోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీవో సాయిప్రసాద్ ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

ఇంద్రవెల్లి, మార్చి 16: ఏజెన్సీలోని గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుద్ధనగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం లింగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లతో పాటు మామిడిగూడ(జీ) బీటీరోడ్డు, జిల్లా పరిషత్ పాఠశాలలో సైన్స్ రూం నిర్మాణం, అంజి గ్రామంలో బోర్‌వెల్ ఏర్పాటుకు ఆయన భూమిపూజ చేశారు. తహసీల్ కార్యాలయంలో షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆర్కా పుష్పలత, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, మాజీ మండలాధ్యక్షుడు నాగోరావ్, ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకట్‌రావ్, పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్, డీఈ పవార్ రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, మార్చి 16: మండలంలోని దొంగచింత గ్రామంలో నీటి సమస్య తీర్చడానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బోర్‌వెల్స్ వేయించారు. అలాగే శ్యాంనాయక్‌తండా గ్రామంలో చెక్ డ్యాం నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్ రావ్, ఇరిగేషన్ డీఈ వినోద్, మాజీ సర్పంచ్ హరినాయక్, శ్యాంనాయక్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All
ఉచిత శిక్షణ-ఉపాధి
★Solar, 5G, Drone, Hardware లతో పాటు కంప్యూటర్‌లో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించబడును. Cont: PMKK, కోటక్ మహింద్ర బ్యాంక్ ఎదురుగా, మంచిర్యాల. సెల్: 7095780999, 7095906999, 7095807999.
NTK-311116
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

బోథ్: సొనాలలో దుకాణాలు మూసి వేయిస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

ఉట్నూర్: ఆందోళన చేస్తున్న నాయకులు

కవిత అరెస్టుపై వెల్లువెత్తిన నిరసన

- ఎక్కడికక్కడే ఆందోళనలు
- అక్రమ అరెస్టు అంటూ మండిపాటు

బోథ్, మార్చి 16 : సొనాలలో బంద్ విజయవంతమైంది. బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు దుకాణ సముదాయాలను మూసి వేయించారు. ప్రతి ఒక్కరూ బంద్‌కు సహకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రతిష్ట దెబ్బతీసేందుకు కవితను ఈడీ చేత అక్రమంగా అరెస్టు చేయించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్నూర్: నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఉట్నూర్‌లో..

ఉట్నూర్, మార్చి 16 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేసి ఢిల్లీ కోర్టులో హాజరుపరిచిన నేపథ్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకొని ఎంపీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీని బలహీన పర్చడానికే కవితను అరెస్టు చేసినట్లు చెప్పారు. వెంటనే కవితను విడుదల చేయకపోతే నిరసన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలాజీ, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు కాటం రమేశ్, ముజీబ్‌ఖాన్, సింగారే భరత్, అలీ, సోనేరావ్, సురేశ్, కామేరి రాజు, బాబా శ్యాం, గిరి, నాయక్ పాల్గొన్నారు.

నార్నూర్‌లో నల్లబ్యాడ్జిలతో నిరసన

నార్నూర్, మార్చి 16 : కవిత అరెస్టును వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాసీం, పట్టణాధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, ఉపాధ్యక్షుడు రాథోడ్ శివాజీ, హన్మంత్‌రావ్, కేశవ్‌పటేల్, చోటు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అరెస్టు అప్రజాస్వామికం

బోథ్, మార్చి 16 : ఎమ్మెల్సీ కవిత అరెస్టు ప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి అన్నారు. శనివారం బోథ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్న సందర్భంలో ఈడీ అధికారులు అరెస్టు చేయడం దుర్మార్గపు చర్యని ఖండించారు. ఉద్యమనాయకుడి బిడ్డైన కవిత ఇలాంటి అరెస్టులకు భయపడే వ్యక్తి కాదన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రజలే ఈ విషయమై సరైన నిర్ణయం తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు బీ శ్రీధర్‌రెడ్డి, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, ఆత్మ చైర్మన్ సుభాష్, యూత్ విభాగం అధ్యక్షుడు ప్రవీణ్, రఫీ, రమణ, ద్యాగల నారాయణ పాల్గొన్నారు.

బోథ్: మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి

ఆటల్లో రాణించాలి

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- విజేతలకు బహుమతులు అందజేత

నేరడిగొండ : విజేతలకు బహుమతులు అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, మార్చి 16 : బాలికలు కూడ చదువుతో పాటు ఆటల్లో రాణించాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 8వ ఇంటర్ జూనియర్ (బాలికల) సాఫ్ట్‌బాల్ పోటీల విజేతలకు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, పాఠశాల ఎస్‌వో రజిత, క్రీడల నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

గుడిహత్నూర్, మార్చి 16 : బోథ్ నియోజక వర్గంలోని ప్రతి పల్లె అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గుడిహత్నూర్ మండలం బెల్లూరి-తేజాపూర్ గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణానికి శనివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలు అందరికీ అందేటట్లు చూడాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా చూపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ న్యాను, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు తిరుమల్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జాదవ్ రమేశ్, ఎండీ గఫార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

నేరడిగొండ, మార్చి 16 : ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించడంతోనే మానసిక ప్రశాంతతను పొందవచ్చని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ భక్తులకు సూచించారు. రోల్‌మామడ గ్రామంలో హనుమాన్ ఆలయ కలశ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆలయంలో వేద పండితులు శ్రావణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, నాయకులు గులాబ్‌సింగ్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

21వ తేదీలోగా ఫీజు చెల్లించాలి

ఆదిలాబాద్ రూరల్, మార్చి 16 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఓపెన్ స్కూల్ విధానంలో అడ్మిషన్ పొంది ఏప్రిల్, మే-2024 నిర్వహించే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే అభ్యాసకులు ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు చెల్లించాలని జిల్లా విద్యా శాఖాధికారి ప్రణీత ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో అడ్మిషన్ పొంది పరీక్షలకు హాజరు కానివారు, హాజరై అనుత్తీర్ణులైన వారు కూడా ఈ పరీక్షలు రాసేందుకు అర్హులని పేర్కొన్నారు. పదో తరగతి తాత్కాల్ పథకం ఫీజు రూ.500తో పాటు నిర్ణీత పరీక్ష ఫీజు ప్రతి సబ్జెక్టుకు రూ.100 (థియరీ), రూ.100 (ప్రాక్టికల్), ఇంటర్మీడియట్ తాత్కాల్ పథకం ఫీజు రూ.వెయ్యితోపాటు ప్రతి సబ్జెక్టుకు రూ.150 థియరీ, రూ.150 ప్రాక్టికల్ ఫీజు చెల్లించాలని తెలిపారు. అధ్యయన కేంద్రాలతో కోఆర్డినేటర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.

క్రీడా పాఠశాలలతో గిరిజన విద్యార్థులకు ప్రయోజనం

క్రీడలను ప్రారంభిస్తున్న అధికారులు

ఉట్నూర్, మార్చి16: గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడానికి క్రీడా పాఠశాలలు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని ఐటీడీఏ పీవీటీజీ ఏపీవో ఆత్రం భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల మైదానంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడా పాఠశాలల తుది ఎంపిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలైన ఉట్నూర్, జాతర్లలో క్రీడాపాఠశాలలు ఏర్పాటు చేయడం విద్యార్థులకు వరంగా మారిందన్నారు. అధికారులు, కోచ్‌ల ప్రోత్సాహంతో గిరిజన విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారన్నారు. క్రీడా పాఠశాలలో ఎంపికైన విద్యార్థుల జాబితాను ఐటీడీఏ పీవో, డీడీలు త్వరలోనే ప్రకటిస్తారన్నారు. ఇందులో నుంచి ఈ నెల 18వ తేదీన హైదరాబాద్‌లో జరిగే వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో ప్రవేశాలకు పంపిస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు శారీరదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీడీవో క్రాంతికుమార్, క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ ఉత్తమ్, హేమంత్, శ్రీనివాస్, రవీందర్, జైవంత్‌రావ్, జలపతి, శివకృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజార్షి షా

ఎదులాపురం, మార్చి 16 : జిల్లాలో ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. శనివారం సంబంధిత అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పదో తరగతి పరీక్షలకు నిమిషం నిబంధన ఎత్తివేయగా ఐదు నిమిషాల వరకు విద్యార్థులను అనుమతించడం జరుగుతుందన్నారు. పేపర్ లీకేజ్ వంటి పరిణామాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం, జిరాక్స్ సెంటర్లను మూసివేయలన్నారు. ఇన్విజిలేటర్స్ ఉదయం 8 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకొని అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. పరీక్షలు పూర్తయ్యాక ప్రశ్నపత్రాలను పోలీస్ బందోబస్తుతో తరలించాలన్నారు. ఈ పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖల అధికారులు, ఇన్విజిలెటర్లు, సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో ఆర్డీవో, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు ఎత్తివేయాలి

ఎదులాపురం, మార్చి 16 : జిల్లాలో విచ్చలవిడిగా ఉన్న బెల్ట్‌షాపులు వెంటనే ఎత్తివేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కుమ్రం భీం భవనంలో సీపీఎల్(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఉన్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు వీటిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. సమావేశంలో జిల్లా నాయకురాలు రేణుక, జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, నాయకులు శ్యాంసుందర్, వనిత, అంజు ,లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

తాంసి, మార్చి 16 : కప్పర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లిష్ స్కూల్ అసిస్టెంట్ విలాస్ గౌడ్ శనివారం 140 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో జూనియర్ అసిస్టెంట్ మృతి

మలపతి స్వామి(ఫైల్)

తాంసి, మార్చి 16 : తాంసి మండల తహసీల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పొన్నారి గ్రామానికి చెందిన మలపతి స్వామి (45) శుక్రవారం రాత్రి పొలం పనులు ముగించుకొని నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్న క్రమంలో వెనుక నుంచి కంటైనర్ ఢీ కొట్టింది. దీంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు రిమ్స్‌కు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. స్వామికి భార్య రజిత, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భారీ వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు..

స్వామి మృతి చెందడంతో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. సుమారు 60కి పైగా కంటైనర్లను అడ్డుకొని వాహనదారులకు ఇబ్బంది కలగకుండా విశాల స్థలంలో పార్కింగ్ చేయించారు. కంటైనర్ డ్రైవర్లకు గ్రామస్తులకు మధ్య గొడవలు జరగకుండా పోలీసులు మోహరించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని నాయకులు కోరారు. ఆదిలాబాద్ రూరల్ సీఐలు ఫణిధర్, అశోక్ కుమార్, ఎస్ఐలు శివరాం, ధనశ్రీ, ముజాయిజ్, విష్ణు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కల్పించారు.

ఉత్తమ రైతు అవార్డు అందుకున్న రామేశ్వర్ గైక్వాడ్



వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రైతు రామేశ్వర్ గైక్వాడ్

ఇచ్చోడ, మార్చి 16 : హైదరాబాద్‌లోని మాదాపూర్ హైటెక్ సిటీలో గ్రామ భారతి తరపున ఈ నెల 16, 17వ తేదీల్లో ఎక్స్పో కిసాన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. పది సంవత్సరాల నుంచి భూమిని, పర్యావరణాన్ని కాపాడుతూ సమాజారోగ్యం కోసం పంటలు పండిస్తున్న నవేగాం గ్రామానికి చెందిన ప్రముఖ ప్రకృతి వ్యవసాయ రైతు రామేశ్వర్ గైక్వాడ్ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

సత్వరన్యాయం అందించడమే ధ్యేయం

ఎదులాపురం: రాజీపత్రాన్ని అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్ వీఆర్ఆర్ వరప్రసాద్

ఎదులాపురం, మార్చి 16 : కక్షిదారులకు సత్వరన్యాయం అందించడమే ధ్యేయంగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్ వీఆర్ఆర్ వరప్రసాద్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డీఎల్ఎస్ఏ సమావేశ మందిరంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 1317 కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. అనంతరం గత నెలలో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తల్లీ కొడుకు గొడవ కేసుకు సంబంధించి కేసులో ఇద్దరు రాజీపడ్డారు. దీంతో రాజీపడినట్లు వారికి పత్రాన్ని అందజేశారు. సమావేశంలో జిల్లా న్యాయమూర్తులు శివరాంప్రసాద్, ప్రమీలాజైన్, దుర్గారాణి, మంజుల, డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేశ్, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పీపీలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

223 కేసుల పరిష్కారం

బోథ్, మార్చి 16 : బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 223 కేసులు పరిష్కరించినట్లు న్యాయమూర్తి హుస్సేన్ తెలిపారు. వివిధ బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు సంబంధించిన అదాలత్ ద్వారా రూ.2,55,882 రికవరీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీపీ శ్రీధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్‌రావ్ దేశ్‌పాండే, కార్యదర్శి పంద్రం శంకర్, న్యాయవాదులు మోహన్‌రావ్, అంగద్ కేంద్రె, దమ్మపాల్, రూపేందర్ సింగ్, కుమ్మరి విజయ్‌కుమార్, జమీర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

నార్నూర్, మార్చి 16 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎంపీడీవో జవహర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సిబ్బంది, మహిళా సంఘాల అధ్యక్షులు, వీవోఏలు, సీసీలు, సీఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఈ కమిటీ సభ్యులు చేయాల్సిన అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం మైస రమేశ్, సీసీలు సంతోష్, శ్రీరామ్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి

విద్యార్థికి పత్రం అందజేస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ వికాస్ మహాతో

ఎదులాపురం, మార్చి 16 : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్) రామంతాపూర్‌లో 2024-25విద్యా సంవత్సరానికి లక్కీడ్రా ద్వారా ఎంపికైన విద్యార్థి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని అసిస్టెంట్ కలెక్టర్ వికాస్ మహాతో అకాంక్షించారు. శనివారం జిల్లా కేంద్రంలోని అసిస్టెంట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఒకటో తరగతిలో ఎస్సీ విద్యార్థి ప్రవేశానికి లక్కీ డ్రాను డీఎస్సీడీవో భగత్ సునీతా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒక సీటు కొరకు జిల్లా నుంచి 14 మంది దరఖాస్తు చేసుకోగా ఒకరిని ఎంపిక చేసి మరో ఇద్దరిని లక్కీ డ్రా ద్వారా వెయింటింగ్‌లో ఉంచారు. అనంతరం లక్కీడ్రాలో ఎంపికైన విద్యార్థి ఉట్నూర్ మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన మాస్టర్ చంద్రగిరి వరణ్‌సాయి తండ్రి రాజేందర్‌కు ఎంపికపత్రం అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ పూర్ణచందర్‌రావు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పారదర్శకంగా నియామకాలు

ఎదులాపురం, మార్చి 16 : రిమ్స్‌లో వైద్య అధ్యాపకుల నియామకాలు పారదర్శకంగా చేపడుతున్నామని డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ అన్నారు. శనివారం రిమ్స్ డైరెక్టర్ ఛాంబర్‌లో 28 మంది వైద్య అధ్యాపకుల నియామకాల ప్రక్రియ చేపట్టారు. ఇందులో ప్రొఫెసర్ (1), అసోసియేట్ ప్రొఫెసర్(3), అసిస్టెంట్ ప్రొఫెసర్(9), ట్యూటర్(8), సీనియర్ రెసిడెంట్లు (7) గురిని నియమించడం జరిగిందన్నారు. ముందుగా వారి పత్రాలను రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, సూపరింటెండెంట్ అశోక్, కమిటీ సభ్యులు పరిశీలించారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

ఇంద్రవెల్లి, మార్చి 16 : ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం